

Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI

Cell: +91 90193 19694

**Services:**

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 15 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 271


# కూటమి పాలన 'అప్పుల జాతర - సంక్షేమానికి పాతర



## - తక్షణమే సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలి
## - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్

(అగ్ని ప్రతినిధి,తాడేపల్లి)

అయిదు నెలల కూటమి పాలన గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.. 'అప్పుల జాతర–సంక్షేమానికి పాతర' అన్నట్లుగా ఉందని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకుడైవర్షన్ పాలిటిక్స్ చేయడం,ప్రశ్నించిన వారిని అక్రమంగా నిర్బంధించడం తప్ప ప్రజలకు చేసిందేం లేదని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.అయిదు నెలల్లో రూ. 57 వేల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ హామీలను కూడా గాలికి వదిలేసిందని చెప్పారు. బడ్జెట్‌లో మూడు పథకాలకు ఏ కేటాయింపులు లేకపోగా, మరో మూడింటికి నామమాత్రంగా నిధులు కేటాయించారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే రూ. 74 వేల కోట్లు కావాలన్న ఆయన,బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదని గుర్తు చేశారు.తల్లికి వందనం పథకానికి రూ. 12,600 కోట్లు కావాల్సి ఉంటే, బడ్జెట్‌లో కేవలం రూ. 5,380 కోట్లు కేటాయించడం చూస్తే,పథకం లబ్ధిదారుల్లో సగం మందికి కోత పడే పరిస్థితి కనిపిస్తోందని ఎమ్మెల్యే చంద్రశేఖర్ చెప్పారు. ఇక నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధికి ఏ కేటాయింపులూ లేకపోగా, ఉచిత సిలిండర్ పథకానికి రూ. 850 కోట్లు, రైతులకు పెట్టుబడి సాయం కోసం కేవలం రూ. 1000 కోట్లు మాత్రమే కేటాయించడం మోసం కాక మరేమిటని నిలదీశారు. మరోవైపు రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా క్షీణించాయన్న ఎమ్మెల్యే, ప్రతి గంటకు నలుగురు ఆడబిడ్డలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, ఘోరాలు జరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై తాను అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధాన ప్రతిని ఆయన మీడియాకు చూపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన,ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబరు వరకు అయిదు నెలల్లో ఆడబిడ్డల పై జరిగిన ఘోరాలకు సంబంధించి 7,393 కేసులు నమోదయ్యాయని, అంటే రోజుకు సగటున 48 ఘటనలు జరుగుతుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వారిని అర్ధరాత్రి కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా తీసుకెళ్లి తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఎమ్మెల్యే చంద్రశేఖర్ తెలిపారు. నేరాన్ని అదుపు చేయలేని ఈ ప్రభుత్వానికి కొనసాగే అర్హత లేదన్న ఆయన, వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ వెంటనే సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఒంగోలు డీయల్డీఓ సస్పెండ్



అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 14): ప్రకాశం జిల్లాలో డీయల్డీఓ ఉషారాణి అనే అధికారిణి సస్పెండ్ అయ్యారు.ప్రస్తుతం ఒంగోలు డీఎల్డీవోగా ఉన్న ఉషారాణి గతంలో డీపీవోగా పనిచేశారు.ఇటీవల గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలు జరిగాయి.ఇందులో ఆమె అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి.దీంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా విచారణకు ఆదేశించారు.ఆ నివేదిక ఆధారంగా ఆమెను ప్రభుత్వానికి సరెండ్ చేయగా.. తాజాగా ఆమెను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో పందుల స్వైర విహారం....!



## - పట్టించుకోని అధికారులు...!

అగ్ని న్యూస్ పెద్దారవీడు(నవంబర్ 14): మండలంలో పగలు రాత్రి తేడా లేకుండా పందుల సంచారం పెరిగిపోయింది. గ్రామాలలో పందులను నివారించేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపడుతున్నా అవి విఫలమవుతూనే ఉన్నాయి. పందుల కారణంగా అపరిశుభ్రత పెరిగిపోయింది. పెద్దారవీడు ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులు పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నా పందులు విషయంలో మాత్రం విఫలమవుతూనే ఉన్నారు. గతంలో పందులను పట్టుకుని అడవులకు తరలించినా పందుల పెంపకందారుల్లో మార్పు రావడం లేదు. దీంతో పట్టణంలోని గాంధీనగర్, సుబ్బరాజుపేట, సెయింట్ ఆన్స్ రోడ్డు, సంత మార్కెట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పందుల కారణంగా అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. అసలే రానున్నది వర్షాకాలం కావడంతో మున్సిపల్ అధికార్లు ఇప్పటి నుంచే పందుల విషయంలో చర్యలు తీసుకోకపోతే రోగాలు ప్రభలే ప్రమాదముందని ప్రజలు వాపోతున్నారు. త్వరలోనే పాఠశాలలు ప్రారంభం కాబోతున్న తరుణంలో పాఠశాలల పరిసర ప్రాంతాల్లో పందుల సంచారాన్ని నివారించి పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టాలి. మరోపక్క పందుల పెంపకందార్లతో మున్సిపల్ అధికార్లు చర్చించి పట్టణ శివారు ప్రాంతాల్లో పందులను పెంచుకునేలా పట్టణంలో సంచరించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎట్టకేలకు నాతనంపల్లి కి తాగు నీరు


6 ప్రకాశం PRAKASAM RK అగ్ని న్యూస్ The Power Of Truth 12 మంగళవారం , నవంబర్ 2024

## నాతనాంపల్లిలో వీధి కుళాయిలకు నీరు రాక అవస్థలు

- రెండు నెలలుగా నీరు రాక ఒట్టి పోయిన కుళాయిలు
- నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ప్రతాప్ రెడ్డి
- గేదెలు కట్టేందుకు వాడుతున్న కుళాయి పైప్

పిచ్చి చెట్లలో కాలిపోయిన నీటి బోరు

అద్వానంగా కొళాయిలు లేకుండా దర్శనం ఇస్తున్న నీటి ట్యాంక్

నీరు రాకపోవడం తో గేదెలను కట్టేసేందుకు వాడుతున్న కొళాయిలు

బకెట్లతో నీటిని మోస్తున్న చిన్నారులు

నీరు లేకుండా దర్శనం ఇస్తున్న నీటి ట్యాంక్

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 11): మండలం లోని మంగళకుంట పంచాయతీలో గల నాతనంపల్లి గ్రామంలో ప్రజలు నీటికోసం ఇక్కట్లు పడుతున్నారు.గ్రామంలో దాదాపు 140 కుటుంబాలు ఉండగా గ్రామంలో ఇంటింటికి ఏర్పాటు చేసిన కుళాయిలు నిరూప యోగంగ దర్శనం ఇస్తున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన ట్యాంక్ లు ఎండిపోయి దర్శ నం ఇస్తున్నాయి. గ్రామం లో హెడ్ ఓవర్ ట్యాంక్ నిర్మించినప్పటికి, ప్రారంభోత్సవానికి నోచుకోకుండా మొండిగా దర్శనమిస్తోంది. ఒక వీధి లో వీధి కుళాయిలు వచ్చే బోరు చెడిపోయి రెండు నెలలు అయిన పట్టించుకున్న దాఖలాలు లేవు పిచ్చి చెట్లతో దర్శనం ఇస్తున్న బోరు, మిగతా మూడు విధులలో వీధి కుళాయిలు ఏర్పాటు చేసినప్పటికి నీరు వదిలేందుకు బోరు లేక ఒట్టి పోయి కనిపిస్తున్నాయి. గ్రామంలో ఒక్క బోరు నుండి వస్తు న్న నీరు ట్యాంక్ కు వస్తుండడంతో ఆ ట్యాంక్ నుండి మోసుకునే పరిస్థితి నెలకొన్నది.ఆ ట్యాంక్ కు కూడా కుళాయిలు లేకపోవడం ఇబ్బంది పడుతూ నీళ్లు పట్టుకుంటున్నారు. పాచిని,చిల్ల చెట్లను తలపిస్తూ ట్యాంక్ అధ్వానంగా కనిపిస్తుంది. అక్కడి నుండి గ్రామంలో పాడి పశువులకు పొలాలకు పనులకు వెళ్లాల్సిన ప్రజలు అచ్చం నీళ్ళ కోసం సమయాన్ని వెచ్చించి పశువులకు నీరు మోసుకునే పరిస్థితి గ్రామం లో నెలకొన్నది. అక్కడి నుండి ఆపసోపా లు పడుతూ చిన్న పిల్లలు నీరు మోస్తూ ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో మూడు బోరు బావులు వున్నా మరమ్మత్తులు చేపించకుండా అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లో నీటి సమస్యను ఆర్ దబ్ల్యు ఎస్ ఏఈ దృష్టికి తీసుకెళ్లి మాట్లాడిన ఒక పాత్రికేయుడికి నిర్లక్ష్యం గా నీరు లేకుండా రెండు నెలలుగా ప్రజలు ఎలా ఉంటారని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చి విధి నిర్వహణ సక్రమంగా చేయాల్సిన ఏఈ అలసత్వధోరణితో నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం విధుల పై నిర్లక్ష్యం కు నిదర్శనంగా తెలియ జేస్తుంది. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు గ్రామం లో నీటి సమస్య ను పరిష్కరించి విధులపై నిర్లక్ష్య సమాధానం ఇస్తున్న ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ప్రతాప్ రెడ్డి పై చర్యలు లు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## - అగ్ని కథనానికి స్పందన





అగ్ని న్యూస్, తర్లుపాడు (నవంబర్ 14): మండలం లోని మంగళకుంట పంచాయతీ నాతనంపల్లి లో వీధి కొళాయిలకు నీరు రాక ప్రజలు అవస్థ లు పడుతున్నారు(గ్రామం లో వీధి కుళాయిలకు నీరు రాక, పైపులకు గే దె లను కట్టేస్తున్నారని అగ్ని న్యూస్ లో వచ్చిన శీర్షిక పై అధికారులు స్పందించారు. సత్వరమే స్పందించి మోటార్ ను బిగించి, పగిలి పోయిన పైపులను జాయింట్ చేసి గ్రామ ప్రజల కు నీరుఅందించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అగ్ని టీం కు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన అంగన్వాడీ ఆయ



అగ్ని న్యూస్,పెద్దారవీడు(నవంబర్ 14) : మండలం లోని బి. చెర్లోపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా శివాం జలి, కార్యకర్త వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె పరిస్థితి విషమంగా ఉండ డంతో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.కార్యకర్త తో పాటు రాజకీయ వేధింపులు కారణమని బాధిత కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో ఉద్యోగా లు పొందిన వారిని టార్గెట్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారి పై కూడా వత్తిడి పె ంచి, ఉద్యోగం వదిలేసి పోయేలా అధికార పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు ఇలా ఆత్మహత్య లకు పాల్పడే పరిస్థితి నెలకొంది అని వినికిడి.



# భాను ప్రకాష్ రెడ్డి సన్మాన కార్యక్రమానికి హాజరైన కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 14):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీటీడీ దేవస్థా న ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన ప్రకాష్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి జె పి ఇన్చార్జి పీవీ కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కాపు రం లో టీటీడీ కల్యాణ మండపానికి నిధులుకేటాయించి అభివృద్ధికి సహకరించ వలసిందిగా కోరారు. అలాగే మార్కాపురం ప్రాంతాన్ని ఒకసారి సందర్శించాలని ఆహ్వానించారు. తప్పకుండా వస్తాను అని భాను ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందించారని కృష్ణారావు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 14): వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం  లయోలా పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభా పోటీలు నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి బహుమతులు ప్రధానము చేసి, తదుపరి పిల్లలకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ చినమనగొండ శివకుమార్, ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు, రీజియన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, స్కూల్ కరస్పాండెంట్ పి. చెంచిరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్ పి పాఠశాలలో బంగారు బాలోత్సవాల కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 14): మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బంగారు బాలోత్సవాల కార్యక్రమాన్ని ప్రతిజ్ఞతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కనకదుర్గ, మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో  బాల కార్మికులు లేని వ్యవస్థ నిర్మించడం,  బాల్య వివాహాలు జరగకుండా చూడటం, బాలల హక్కులను కాపాడటము కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాన్ సుందరం మండల విద్యా శాఖ అధికారి పి శ్రీనివాసులు మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ ఖలీల్, ఆర్ఐ గోపి , లైబ్రేరియన్ వై వెంకట్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్  కార్యాలయంలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు




అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 14): భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్రం కోసం తొమ్మిది సార్లు జైలుకు వెళ్లి సుదీర్ఘ కాలం పాటు జైలు జీవితం గడిపి ఈ దేశ స్వాతంత్ర ఉద్యమం కోసం తన ఆస్తులను సర్వస్వము అర్పించిన త్యాగశీలి జవహర్ లాల్ నెహ్రూ అని కొనియాడారు. స్వాతంత్రం అనంతరం రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా ఈ దేశఅభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలకుపునాదులు వేసిన మహోన్నత వ్యక్తి నెహ్రూ అని, ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కొనసాగిస్తారని సైదా అన్నారు. నెహ్రూ జయంతి ని  పుష్కరించు కొని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం పేరుతో ఘనంగా ఆయన జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఈ దేశంలో ఉన్న 142 కోట్ల మంది ప్రజలు ఆనందోత్స వాలతో జరుపుకుంటారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు, బి. ఆర్. గౌస్, పాలపర్తి విజేశ్ రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రూ భారతదేశ సమైక్యతను,సమగ్రతను కాపాడటం కోసం ఎన్నో త్యాగాలు చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శీను, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది గోరంట్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకప్, ఫైనం మధు, రాయపాటి గిడ్విన్, ప్రసాద్ , కరీం  భాష, జోసెఫ్, షేక్ వలి, మొహిద్దిన్, శేఖర్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి దేశ ప్రగతికి తోడ్పడాలి



### - తహశీల్దార్ ఆవుల సురేష్

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (నవంబర్ 14): బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొనకనమెట్ల జడ్పీహెచ్ స్కూల్ నందు తహసిల్దార్ ఆవుల సురేష్,నెహ్రూ పటానికి పూలమాలవేసి సత్కరించి బాలలను ఉద్దేశించి ప్రసంగించారుమైనర్ వివాహాలు జరగకూడదని,నేటి బాలలే రేపటి పౌరులై దేశ ప్రగతికి తోడ్పడాలని, విద్య ముందు ఎటువంటి ఆస్తులు సరిపడవని, ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగం వచ్చేలా కష్టపడి చదివి దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. పిల్లలు చదువుకొని ఉద్యోగం తెచ్చుకున్న తర్వాత తల్లిదండ్రులు నిజమైన ఆనందాన్ని పొందుతారని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆర్ ఐ మహాదేవ రెడ్డి,వి ఆర్ ఓ లు ఎం రమేష్, దిలీప్ కుమార్, జానయ్య, శ్రీనివాసరెడ్డి, బాష, భవాని తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

## యంపిపిఎస్ లో బాలల దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 14): గిద్దలూరు యంపిపిఎస్ లో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మండల విద్యాశాఖ అధికారులు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బోర్డు మెంబర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు 5000 రూపాయలు పాఠశాలకు బహుకరించారు.వీటిని తరగతికి ఇద్దరు విద్యార్థుల చొప్పున 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 చొప్పున అందజేశారు. అలాగే మానవతా అధ్యక్షుడు శివారెడ్డి వారి సతీమణి పుట్టినరోజు సందర్భంగా 40 పెన్నులు విద్యార్థులకు బహుకరించారు. అలాగే మానవత ట్రెజరర్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు 500 రూపాయల విలువైన బహుమతులు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా తనుగొండ రంగస్వామి టీచర్ 520 రూపాయలతో పిల్లలకు బహుమతులు అందజేశారు.

## విద్యార్థులు లక్ష్యాలు ఏర్పరచుకోవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 14): స్థానిక వాసవి విద్యానికేతన్ నందు జాతీయ బాలల దినోత్సవం ప్రిన్సిపల్, డైరెక్టర్ ఏ రంఞయ్య, ఏవో రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి పిల్లలందరిని అలరించారు. జాతీయ బాలల దినోత్సవం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు వారి చేతుల్లోనే దేశభక్తి ఆధారపడి ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి లక్ష్యాలను ఏర్పరచుకుని దేశానికి ఉపయోఞపడే విధంగా ఎదగాలని కే రంఞయ్య విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని తఞు సూచనలు చేశారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## డివిజన్ గ్రామ సహాయకుల కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 14): రెవిన్యూ అసోసియేషన్ భవనంలో గురువారం మార్కాపురం డివిజన్ గ్రామ సహాయకుల ఎన్నిక జరిగింది. మార్కాపురం మండలం కోలబీములపాడు గ్రామ సహాయకుడు మర్రిపూడి బ్రహ్మయ్య అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కాశీరాం నాయక్, సహా అధ్యక్షులుగా ముక్కు శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా గుండె బొమ్మ రంగారావు, ప్రధాన కార్యదర్శిగా రావూరి మోజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా నారాయణమ్మ, వి.రాజేష్, పీ.జాయిసన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నూతన డివిజన్ కమిటీతో మార్కాపురం సబ్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వారి యొక్క సమస్యలను మెమోరాండం ద్వారా సమర్పించారు. గ్రామ రెవిన్యూ సహాయకులలో సీనియార్టీ ప్రకారం అటెండర్ ,వాచ్మెన్, గ్రామ రెవెన్యూ అధికారిగా ప్రమోషన్స్ కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. తదుపరి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, డివిజన్ లోని అన్ని గ్రామాల రెవిన్యూ సహాయకులు రాష్ట్ర అధ్యక్షులు గరికిపాటి బ్రహ్మయ్యను ఘనంగా సత్కరించారు.

## కమల హైస్కూల్ లో బాలల దినోత్సవం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 14): స్థానిక కమలా హైస్కూల్ (సిబీ ఎస్ఈ మార్కాపురం నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ పి. పవన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్.పి. సింధుజ లు పాల్గొన్నారు. కార్య క్రమంలో ముందుగా పాఠశాల కరస్పాండెంట్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటామని భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ కార్య క్రమాన్ని జరుపుకుంటారన్నారు. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారని, పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు అని చెప్తూ సందేశం ఇచ్చారు. కమలా హైస్కూల్ ప్రిన్సిపాల్ డా. స్వరూప్ రంజన్ మాట్లాడుతూ పిల్లలు మంచి విద్య బుద్దులు నేర్చుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరు నెహ్రూ జీవితాన్ని అవలంబించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాలైన ఆటలపోటీలు నిర్వహించడం జరిగింది అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

# జడ్ పి బాలుర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్14): స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం డివిజన్ ఉప విద్యాధికారి శామ్యూల్ జార్జ్, మార్కాపూర్ మండల తహసిల్దార్ చిరంజీవి,ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చందలూరి శ్రీధర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు టి.యన్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్ ఉప విద్యాధికారి సామ్యూల్ జార్జ్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనదని దానిని వీలైనంత గా ఆస్వాదించాలని ప్రతి ఒక్కరికి బాల్యం మరుపురాని జ్ఞాపకం గా ఉండాలని నేటిబాలులు రేపటి పౌరులని..బాల్యం పునాది పైనే మన జీవితం ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాల్య దశను ఎంతో చక్కగా ఆనందంగా ఆస్వాదించాలని పేర్కొన్నారు.మండలం తహసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ తనకు నిజజీవితంలో ఎదురైన ఎన్నో విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో ఏ వన్ గ్లోబల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బాల్యం అమృతంతో సమానమని దాన్ని ఆస్వాదించడం మన కర్తవ్యం అని తెలియజేశారు.జగన్నాథ్ మాట్లాడుతూ పిల్లలు తమ బంగారు జీవితాన్ని పిల్ల ల స్థాయిలో ఒక క్రమశిక్షణతో తమ జీవితాన్ని నిర్మించుకోవాలని పిలుపు ఇచ్చారు.పాఠశాలలో పిల్లలకు నిర్వహించిన వివిధ క్రీడాంశాలవిజేతలకు ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ షంషీర్ ఆలీభేగ్ సౌజన్యంతో బహుమతులను అందజేశారు.విద్యార్థులకు ఆటల పోటీలు, డ్రాయింగ్, క్విజ్, తరగతి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. దాదాపు 120 మంది విజేతలకు ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థుల అందరికీ ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ  బాలల చిరునవ్వులోనె భారతదేశం భవిష్యత్తు ఇమిడి ఉందని పేర్కొన్నారు.నవ వసంతాల సుదీర్ఘ చరిత్ర గల పాఠశాల నందు ఎంతోమంది విద్యార్థులు తమ బాల్య జీవితం నుంచి ఎన్నో గొప్ప విషయాలు తెలుసుకొని తమ జీవితంలో అత్యుత్తమ వ్యక్తులుగా ఎదిగారని వక్తలు కొనియాడారు..  ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు  పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నాయకుడు రసూల్ మృతి



అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్14):మండలంలోని తుమ్మలచెరువు గ్రామం సర్పంచ్ షేక్ షాజహాన్ భర్త రసూల్ (50) ఇటీవల కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులో చికిత్స పొందడంతో ఆరోగ్యం కుదుటపడటం జరిగింది. దీంతో ఆరోగ్యం బాగుంది అనుకునే సమయంలో అనుకోకుండా గురువారం ఆయన స్వగృహంలో మరణించడం జరిగింది. దీంతో గ్రామ సర్పంచ్ షాజహాన్,పిల్లలు దిక్కులేని వారిగా అయిపోయామని రోధిస్తున్నారు. ఈయన మరణ వార్త వినగానే బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈయన భౌతిక కాయని కి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ ప్రజలు నివాళులర్పించారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ఉర్దూ పాఠశాల తర్లుపాడు ప్రత్యేక వేశాధారణ లో విద్యార్థులు

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 14): మండల కేంద్రం తర్లుపాడు గ్రంధాలయంలో నవంబర్ 14 పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవము సందర్భంగా గ్రంధపాఠకులు టివి సుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంధాలయ వారోత్సవాలు సర్పంచ్ పల్లెపోగు వరాలు ప్రారంభించారు.ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం జాతీయజెండాను ఆవిష్కరించి గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించారు.అనంతరం తహసీల్దార్ విజయ భాస్కర్,ఈపిఓ ఆర్డీ టీ సుకుమార్ లు బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం విద్యార్థులకు విద్యాశాఖధికారి టు అత్యుత సుబ్బారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని మీరు బాల్యంలో చక్కగా చదువుకొని మంచి విద్యావేత్తలుగా ఎదిగి డాక్టర్, లాయర్, ప్రభుత్వ అధికారులుగా, పారిశ్రామిక వేత్తలుగా, దేశానికీ పాటు పడే విధంగా ఎదగాలని తెలిపారు. అనంతరం తర్లుపాడు ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆష్రఫ్ అలీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలకు తహసీల్దార్ విజయ భాస్కర్, విద్యాశాఖ అధికారి సుజాత, ఈపిఓఆర్డీ టీ సుకుమార్ పాల్గొని విద్యార్థులు ప్రత్యేక వేషధారణతో ఆర్మీ, డాక్టర్, పైలెట్, పోలీస్, వివిధ వేషధారణతో అలరించిన చిన్నారులను అభినందించారు. వారి తో ముచ్చటించి వారి వేషధారణ ఏమిటి వారి గొప్పదనం ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు బాల్యం గొప్పదనం గురించి, ఉన్నత శిఖరాలకు ఎలా చేరాలో విద్యార్థులకు తెలిపారు. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్  స్కూల్ చైర్మన్ వెన్నా రాజారామ్ రెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు పాఠశాలలో సుగుణబాల అవార్డు లను తరగతి గదిలో సుగుణాలు కలిగిన ప్రతి తరగతి నుండి ఒక అబ్బాయి, ఒక అమ్మాయికి సుగుణ బాల అవార్డు ను స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి చేతులు మీదుగా అవార్డు ప్రధానం చేశారు. అనంతరం 1996-1997 పూర్వ విద్యార్థులు బాలల దినోత్సవం సందర్బంగా పాఠశాలలో 465 మంది విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ 10 వేల విలువ గల పాడ్స్ ను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ అరటి పంలను పంపిణీ చేశారు. ఆపూర్వ విద్యార్థులకు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నందుకు వారిని శాలువతో సత్కరించారు. తర్లుపాడు మండలం లింగారెడ్డి కాలనీ లో గల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మౌలాలి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి సుధాకర్, సర్వేయర్ వెంకటరెడ్డి, వెల్ఫేర్ సుధీర్, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వైద్యశాలకు వీల్ చైర్ ల బహుకరణ



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్14): ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, వారి తండ్రి దప్పిలి ఈశ్వర్ రెడ్డి జ్ఞాపకార్థం రెండు వీల్ చైర్లను ఏరియా వైద్యశాల ఆర్ఎంఓ డాక్టర్ కడప రమణారెడ్డికి గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టామని భవిష్యత్తులో పేద ప్రజల కొరకు పేద రోగుల కొరకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఆర్ ఎం ఓ డాక్టర్ రమణా రెడ్డి మాట్లాడుతూ వైద్యశాలకు వీల్ చైర్స్ బహూకరించడం అభినందనీయమని ఈ సందర్భంగా దాతలను అభినందిస్తున్నామని ఆయన అన్నారు.

## పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 14): స్థానిక జవహర్ నగర్ కాలనీ లోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ కి సంబంధించిన రెండు కేంద్రాలలో 1986 – 87 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సేవా కార్యక్రమం నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంటక సుబ్బారెడ్డి ,అన్నా రాము మాట్లాడుతూ మా సంఘం తరపున పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ,పాఠశాలకు పుస్తకాలు వితరణ లాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించామని అన్నారు.మానసిక వికలాంగులను వారి ఆలనాపాలన ,విద్యాభ్యాసం తదితర వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ను అభినందించారు .వీరు చేస్తున్న సేవ ఎంతో గొప్పదని కొనియాడారు. భవిష్యత్తులో కూడా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీకి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాము అని అన్నారు.అనంతరం ముందు రోజు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు.అనంతరం ఈ రెండు కేంద్రాలలో ఉన్న మానసిక వికలాంగులకు భోజన సదుపాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, సంఘ కోశాధికారి తన్నీరు వెంకటరమణ, తడికమల్ల శ్రీనివాసరావు, డాక్టర్ భాష ప్రకాష్, జలీల్ .ఇస్మాయిల్ ఆంజనేయులు, కృష్ణారావు, ప్రసాదు, నాగరాజు, ఎం ఆర్ కె భాష, సొసైటీలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వై పాలెం పాఠశాలల్లో ఘనంగా బంగారు బాల వారోత్సవాలు ప్రారంభం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 14): మండలం లోని కేజీబీవీ ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర పాఠశాల, ఎర్రగొండపాలెం జి హెచ్ ఎస్ పాఠశాలల్లో బాలల దినోత్సవం కార్యక్రమానికి యం ఆర్ ఓ బాల కిషోర్ , యంపిడివో శ్రీనివాసులు ,యంఇఓలు ఆంజనేయులు, మల్లూ నాయక్, డా.కోటా నాయక్, గోల్డెన్ ఇండియా ప్రతినిధి జి పి వెంకటేశ్వర్లు లు ముఖ్య అతిధులుగా హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నీ చోట్ల ముందుగా పండిట్ చాచా నెహ్రూ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యం ఆర్ ఓ బాల కిషోర్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి మొదటి ప్రధాని అనీ , స్వాతంత్ర్యోద్యమంలో నెహ్రూ పాత్ర వివరించారు. విద్యార్ధులు చిన్నప్పటినుండే దేశభక్తి , పెద్దల పట్ల గౌరవ భావాలు కలిగివుండాలన్నారు.నేటిబాలలే రేపటి బాలలు , భవిష్యత్తు అన్న నానుడి నిజం చేయాలని అది ఒక సంకల్పంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.మరోముఖ్య అతిథి యంపిడివో శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య నంతరం భారతదేశ ఆర్ధికవ్యవస్థ గాడిన పెట్టడానికి ప్రణాళికా వ్యవస్థ ఏర్పాటు చేశారు.ఆయన జీవితం ఎందరికో ఆదర్శమన్నారు. బాల్య వివాహాలు చేసుకోకుండా,బాలకార్మికులు గా మారవద్దు అన్నారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ నెహ్రూ కు చిన్న పిల్లలంటే అమితమైన ప్రేమ ఇష్టమనీ , తను ప్రధాని అయినప్పటికీ ప్రతీరోజూ కొంత సమయం పిల్లలకోసం కేటాయించేవారనీ దాని సందర్భంగానే ఆయన పుట్టినరోజు ను బాలల దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు.నెహ్రూ న్యాయవాదవృత్తిలో చేరి గాంధీ అనుచరుడుగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశపౌరులను ముందుండి నడపటం నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు.మరో యంఇఓ మల్లూనాయక్ మాట్లాడుతూ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశనాయకుల పుట్టినరోజు అంటే చాక్లెట్లు , ప్రైజులు కాదనీ వారి జీవిత విశేషాలు తెల్సుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.గోల్డెన్ ఇండియా ప్రతినిధి జి పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్ధులంతా మంచి నడవడిక సత్ప్రవర్తనతో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు,పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలని దేశనాయకుల జీవితాలు గ్రంధాలయాలలో పుస్తకాలు బాగా చదవాలని పిలుపునిచ్చారు.పాఠశాలలో క్రీడలు పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులతో అభినందనలు తెలియజేశారు.అనంతరం అధికారులు విద్యార్ధులతో కలసి బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేశారు.అంతకు ముందు యంఇఓ లు యం ఇ ఓ కార్యాలయంలో విద్యార్ధులతో కలసి మొక్కలు నాటడం జరిగింది. నాలుగు కొబ్బరిమొక్కలు స్వచ్ఛందంగా నాటినసి ఆర్ యం టీ లు మూర్తి,దుర్గారావులను యంఇఓ లుఅభినందించారు.మండలంలోని అన్నిపాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయనీ , విద్యార్ధులకు వేషధారణలు, నాటికలు , విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు ,చక్కగా నిర్వహించారనీ , ప్రత్యేక వంటకాలతో విద్యార్థుల కు విందుభోజనాలు ఏర్పాటు చేశారనీ వారందరినీ యంఇఓలు అభినందించారు. ఈ కార్యక్రమం లో హెచ్ యం లు తిరుమల దేవి, రమాదేవి,సురేష్, గుల్షన్, రిటైర్డ్ హెచ్ఎం చెన్నయ్య, సార్డ్స్ సమస్థ మరియబాబు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మెుర్రి పిచ్చయ్య కు ఘన సన్మానం



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్14): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మెుర్రి. పిచ్చయ్యను ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి  లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలోప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ జరిగింది.  ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత అయిన డాక్టర్ పిచ్చయ్య యొక్క సేవలను ప్రశంసించి దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లె తన జీవితంలో మర్చిపోలేని మైలురాయని తాను ఈ పాఠశాలలోనే పనిచేస్తూ 2019లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా, 2024లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందానని అన్నారు విద్యార్థుల విద్యాభివృద్ధికి, హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని ఘన సత్కారం చేశారు.

## జిపిడిపీపై మండల స్థాయిలో  శిక్షణ కార్యక్రమం



అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్14):స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభి వృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) 2025-26 తయారీపై  గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై , పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఉపాధి, శిశు సంక్షేమ, శాఖ వారికి  శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.  ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు గైహాజరయ్యారు.ఈ సందర్భంగా ఈవోపీఆర్డి టి. సుకుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ఆర్థిక ప్రణాళికలో పొందుపరచాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన అంశాలతో పాటు ప్రకృతి విపత్తుల సమయంలో అవసరమైన అంశాలను కూడా ప్రణాళికలో పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఏపీఓ కొండయ్య, ఏఓ బుర్రి చంద్రశేఖర్,సూపర్ వైజర్ కృష్ణ వేణి, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 14):పట్టణం లోని శ్రీ సాయిబాబా మందిరంలో కార్తీకమాసం సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)